## క్లుప్తంగా

### ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలు సాకారం

**మహబూబాబాద్ రూరల్:** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేద ప్రజల కలలను సాకారం చేస్తుందని కాంగ్రెస్ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్, 15వ వార్డు ఇన్‌చార్జ్ సంపంగి రామచంద్రు అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని 15వ వార్డు పరిధిలో రెడ్యానాయక్ కాలనీలో పలువురి ఇందిరమ్మ ఇళ్లకు సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఇందిరమ్మ వార్డు ఆఫీసర్ శ్రావణ్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు చాంద్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెన్నూరి విజయలక్ష్మి, యూత్ నాయకులు పాల్గొన్నారు.

### ఫిజియోథెరపీతో ఆరోగ్యం మెరుగు



**నెహ్రూసెంటర్:** ఎలాంటి మందులు వినియోగించకుండా ఫిజియోథెరపీ ద్వారా ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుందని జీఎంసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్, తెలంగాణ ఫిజియోథెరపిస్టు యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. ఫిజియోథెరపీ డే సందర్భంగా సోమవారం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో తోట సంపత్, ఫిజియోథెరపిస్టులు విజయ్, వెంకటేశ్వర్లు, రమేష్, శ్రీనివాస్, గణేష్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు

**బయ్యారం:** ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదినం సందర్భంగా సోమవారం బయ్యారంలో కేక్ కటింగ్ చేసిన కాంగ్రెస్ నాయకులు ఇల్లెందులో ఎమ్మెల్యేను కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సోమేష్, రాంమూర్తి, గోపాల్, వెంకటేశ్వర్లు, రమేష్, శ్రీనివాసరెడ్డి, వీరస్వామి, నాగేందర్, అరుణ్, మోహన్‌రావు, అశోక్, భాస్కర్, నాగేశ్వరరావు, వినయ్, ప్రసాద్, సునీల్ పాల్గొన్నారు.

### రక్తదాన శిబిరం



**గార్ల:** ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదినం సందర్భంగా గార్లలో 60 మంది యువకులు రక్తదానం చేసినట్లు పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ తెలిపారు. సోమవారం గార్లలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, గుండా వెంకట్‌రెడ్డి, భూక్యా నాగేశ్వరరావు, మన్నేపల్లి సైదయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఏఎంసీ డైరెక్టర్ అశోక్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### సంప్రోక్షణ పూజలు

**కురవి:** చంద్రగ్రహణం తర్వాత మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయాన్ని సోమవారం ఉదయం 4.30గంటలకు ఆలయ పూజారులు తెరిచారు. వేదపండితులు సంప్రోక్షణ పూజాధికాలు నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు.

### ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి

**నెహ్రూసెంటర్:** రాష్ట్ర విభజన హామీలో భాగంగా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్ డిమాండ్ చేశారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ఉద్యమ కేసులో భాగంగా సోమవారం కోర్టుకు హాజరయ్యారు. మేక వీరన్న, కేదాసు రమేష్ పాల్గొన్నారు.

### గిరిజన పాఠశాలలను బలోపేతం చేయాలి



**మహబూబాబాద్ అర్బన్:** జిల్లాలోని గిరిజన పాఠశాలలను బలోపేతం చేయాలని జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు దేశీరాం అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో సోమవారం గిరిజన పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటుపై ఉపాధ్యాయ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కొత్తగూడ ఏటీడీఓ భాస్కర్, ఏసీఎం రాములు, జీసీడీఓ విజయ, గిరిజన శాఖ ఆఫీస్ అధికారి కొమ్ములు, నాయకులు శ్రీనివాస్, సక్రు, సురేదర్, ప్రభాకర్, హరిసింగ్ రాథోడ్, శంకర్, బిక్షం, భాస్కర్, శ్రీనివాస్, శ్రీధర్, యాకూబ్, భద్రు, రమేష్, హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ‘విద్యుత్’లో సిబ్బంది కొరత

- ఒక అసిస్టెంట్ లైన్‌మన్ మాత్రమే విధులు
- సకాలంలో పరిష్కారం కాని సమస్యలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



డోర్నకల్ విద్యుత్ సబ్‌స్టేషన్



విధులు నిర్వహిస్తున్న ఏఎల్ఎం (ఫైల్)

**డోర్నకల్:** డోర్నకల్ సబ్‌స్టేషన్ పరిధిలో సిబ్బంది కొరతతో విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకే ఒక్కడు అన్నట్లుగా కేవలం అసిస్టెంట్ లైన్‌మన్ మాత్రమే డోర్నకల్ పట్టణంలో విధులు నిర్వహిస్తుండడంతో విద్యుత్ సమస్యలు సకాలంలో పూర్తి కావడం లేదు. డోర్నకల్ సబ్‌స్టేషన్ పరిధిలో 65 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉండగా 150కిలోమీటర్ల పరిధిలో ఎల్‌టీ లైను, 13కిలోమీటర్లలో 11కేవీ లైన్ విస్తరించి ఉంది. ఎల్‌టీ లైనుకు సంబంధించి సుమారు మూడువేల విద్యుత్ స్తంభాలు, 11కేవీకి సంబంధించి 300 విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. పట్టణంలో కేటగిరి–1కు సంబంధించి 4600, కేటగిరి–2కు 900, కేటగిరి–3కు 30విద్యుత్ మీటర్ కనెక్షన్లు ఉండగా 300 వ్యవసాయ కనెక్షన్లు, మున్సిపాలిటీకి సంబంధించి 90 కనెక్షన్లు ఉన్నాయి.

డోర్నకల్ సబ్‌స్టేషన్ పరిధిలో ఏఈ, సబ్ ఇంజనీర్, లైన్ ఇన్‌స్పెక్టర్, లైన్‌మన్, అసిస్టెంట్ లైన్‌మన్, రెండు జేఎల్ఎం పోస్టులు ఉన్నాయి. ప్రస్తుతం ఏఈ మండల వ్యాప్తంగా విధులు నిర్వహిస్తుండగా, సబ్ ఇంజనీర్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన విధులు నిర్వహిస్తున్నారు. అసిస్టెంట్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న జగన్ ఏఈ పర్యవేక్షణలో ప్రైవేట్ వ్యక్తి సహకారంతో విధులు నిర్వహిస్తున్నాడు. నాలుగు ముఖ్యమైన పోస్టులు ఖాళీగా ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనులు చేపట్టడంతో నెలరోజులపాటు విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం కలగడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్ తీగలకు చెట్లు తాకడం, వర్షాలతోపాటు పలు కారణాలతో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగి ఇబ్బందులు తలెత్తడం, సిబ్బంది కొరత ఉండటంతో సకాలంలో సమస్యలు పరిష్కారం కాక విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి సబ్‌స్టేషన్ పరిధిలో పూర్తిస్థాయిలో సిబ్బంది నియామకం చేపట్టి విద్యుత్ సమస్యలు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఓటర్ జాబితాపై అభ్యంతరాలు తెలపాలి



పెద్దవంగర: నాయకులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

**గూడూరు:** స్థానిక సంస్థల ఎన్నికలపై జీపీలలో ఓటరు జాబితాపై ఏమైనా సవరణలు ఉంటే సరిచేసుకోవాలని ఎంపీడీఓ సత్యనారాయణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రాజకీయ పార్టీ నాయకులతో మండల ప్రజాపరిషత్, జిల్లా ప్రాదేశిక ఎన్నికలపై సమావేశం నిర్వహించారు.

**మరిపెడ రూరల్:** మరిపెడ మండలంలోని 15 ఎంపీటీసీ స్థానాలకు 92 పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేస్తున్నట్లు ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీలు నాయకులు, అధికారులతో సమీక్ష సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా మరిపెడ మండలంలోని 15 ఎంపీటీసీ స్థానాల ఓటర్ లిస్ట్ డ్రాఫ్టును ప్రదర్శించారు.

**గార్ల:** ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే నేడు సాయంత్రం లోగా తెలపాలని ఎంపీడీఓ మంగమ్మ సూచించారు. సోమవారం గార్ల ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. తుది ఓటర్ల జాబితా ఈనెల 10న ప్రదర్శించనున్నట్లు ఆమె వెల్లడించారు.

**పెద్దవంగర:** అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగదని ఎంపీడీఓ వేణుమాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఓటరు జాబితా అభ్యంతరాలపై పలు పార్టీల మండల నాయకులతో సమావేశం చేపట్టారు. ఓటరు జాబితాలో ఎలాంటి అభ్యంతరాలు రాలేదని, సంబంధిత అధికారులకు నివేదిస్తానని ఎంపీడీఓ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కర్ చారి, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**నెల్లికుదురు:** ఓటరు జాబితా పోలింగ్ భూతుల అభ్యంతరాలపై వివిధ పార్టీల నాయకులతో ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ సింగారపు కుమార్ తెలిపారు.

## సొంత భవనాలు లేక ఇబ్బందులు



ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

**మహబూబాబాద్:** అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలని సీపీఎం వన్ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని డీడబ్ల్యూఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా రావుల రాజు మాట్లాడుతూ.. ప్రధానంగా 14, 15వ వార్డు పరిధిలోని గిరిప్రసాద్ నగర్ కాలనీలో, బీటీఆర్ నగర్ రెడ్యానాయక్ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్లకు సొంతభవనాలు, కనీస సౌకర్యాలు లేక పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు కుర్ర మహేష్, దేవేందర్, వినయ్, భద్రాసి, పరమేశ్వర్, సీతారాములు, సురేష్, ఉపేంద్ర, హిమ బిందు, తదితరులు పాల్గొన్నారు.

## జీఓ నంబర్ 99ని రద్దు చేయాలి



ధర్నా చేస్తున్న నాయకులు

**మహబూబాబాద్ రూరల్:** జీఓ నంబర్ 99ని రద్దు చేయాలని మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ డిమాండ్ చేశాడు. జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బందికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా అశోద భాస్కర్ మాట్లాడుతూ.. జీఓ 99 తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందుకూరి వెంకటాద్రి, కారం ప్రశాంత్, బాణాల సంజీవ, పత్తి దర్గయ్య, ఉప్పలయ్య, వెంకన్న, వెంకన్న, సోమయ్య పాల్గొన్నారు.

## నాణ్యమైన ఆహారం అందించాలి



అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన డీడబ్ల్యూఓ

**కురవి:** అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని డీడబ్ల్యూఓ శిరీష అన్నారు. మండల కేంద్రం శివారు లింగ్యా తండాలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని డీడబ్ల్యూఓ శిరీష సందర్శించారు. కేంద్రంలో తలుపులు లేకపోవడంతో తండావాసుల కోరిక మేరకు దాతలు అరుణ, అంజనీదేవి స్పందించి రూ.5వేల సాయం అందించగా కొత్తగా తలుపులు తెచ్చి సోమవారం అమర్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీఓ లక్ష్మి, సూపర్‌వైజర్ రమ, హెచ్ఎం ఎల్లయ్య, కార్యదర్శి సుధాకర్, అంగన్‌వాడీ టీచర్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకావ్యశతకం పుస్తకావిష్కరణ



పుస్తకం ఆవిష్కరిస్తున్న మువ్వ శ్రీనివాస్, తదితరులు

**దంతాలపల్లి:** మండలం దాట్ల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న జంపాల కావ్య మేథస్సు అద్భుతం అని జాషువా సాహిత్య వేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ప్రముఖ కవి మువ్వ శ్రీనివాస్ అన్నారు. సోమవారం కావ్య రచించిన శ్రీకావ్య శతకం పుస్తకంను ఆవిష్కరించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. 10వ తరగతిలోనే శతకం పద్యాలు రచించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం మంచి పరిణామం అన్నారు. కావ్య రచనలకు తోడ్పాటునందించిన పాఠశాల హెచ్ఎం కృష్ణయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాము, పాఠశాల చైర్మన్ ఎల్లమ్మ, మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొమ్మినేని సతీష్, పుస్తక ప్రచురణ కర్త జాంగీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాషాయ జెండా ఎగరాలి



మాట్లాడుతున్న రాములు గౌడ్

**పెద్దవంగర:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాషాయం జెండా ఎగరాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పల్లెపల్లెకి బీజేపీ, గడపగడపకు కార్యకర్త కార్యక్రమం మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కర్ చారి ఆధ్వర్యంలో సోమవారం పలు గ్రామాల్లో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కర్ చారి, బీజేవైఎం మండల అధ్యక్షుడు మెరుగు సందీప్, మండల కార్యదర్శి సుధాకర్, నాయకులు శంకర్, కిరణ్, బాలు, దాసు, శ్రీకాంత్, సాయి, చరణ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలల బలోపేతమే లక్ష్యం

**గూడూరు:** కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా స్వచ్ఛ ఏవమ్ హరిత విద్యాలయ రేటింగ్ (ఎస్‌హెచ్‌వీఆర్) కార్యక్రమాన్ని రూపొందించిందని ఎంఈఓ జె.రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో సోమవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఉపాధ్యాయులకు ఎస్‌హెచ్‌వీఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

### చైన్ స్నాచింగ్

**మహబూబాబాద్ రూరల్:** ఓ మహిళ మెడలోని బంగారు పుస్తెలతాడు అపహరణకు యత్నించిన క్రమంలో సదరు మహిళ ప్రతిఘటించగా బంగారు గోపితాడు ఉండిపోయి మూడు గ్రాముల బంగారు ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. జిల్లా కేంద్రంలో సోమవారం ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని షికార్ ఖానగడ్డ ప్రాంతానికి చెందిన తోట శ్రీను భార్య రజిత ఈనెల 6న ఇంటి ముందు కళ్లాపి చల్లి ముగ్గు వేస్తోంది. ఈ క్రమంలో ఇద్దరు యువకులు ఆ ప్రాంతానికి బైక్ వచ్చారు. కొంత దూరంలో బైక్ నిలిపి ఉంచగా అందులో ఒకడు ఆమె వద్దకు వచ్చి ఆమె మెడలోంచి బంగారు పుస్తెలతాడు లాక్కొని వెళ్లే ప్రయత్నం చేశాడు. అంతలోనే ఆమె గట్టిగా అరుపులు వేయడంతోపాటుగా ప్రతిఘటించింది. బంగారు పుస్తె, మరో రెండు బంగారు గుండ్లు తీసుకుని పరారయ్యాడు. జరిగిన సంఘటనపై బాధితులు టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### హెల్మెట్ల అందజేత

**తొర్రూరు రూరల్:** మండంలోని వెలికట్ట ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా పని చేస్తున్న ఉమాదేవి తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన హెల్మెట్లను ఎంఈఓ బుచ్చయ్య చేతుల మీదుగా సమగ్ర సర్వశిక్షణ ఉద్యోగులకు సోమవారం అందజేశారు.

## యూరియా కోసం రైతుల క్యూ..



నెల్లికుదురు: యూరియా కోసం క్యూలో నిలబడిన రైతులు

**డోర్నకల్:** మండలంలోని గొల్లచర్ల సమీపంలోని పీఏసీఎస్ ఎదుట యూరియా కోసం సోమవారం రైతులు క్యూ కట్టారు. గొల్లచర్ల, చిలుకోడు, అమ్మపాలెం, వెన్నారం రైతు వేదికల్లో కూపన్లు రాయించుకున్న రైతులు గొల్లచర్ల పీఏసీఎస్ వద్ద యూరియా బస్తాలు తీసుకున్నారు.

**కురవి/దంతాలపల్లి:** మండల కేంద్రంలోని సొసైటీ వద్ద సోమవారం రైతులు యూరియా కోసం బారులుదీరారు. కొన్నిచోట్ల అధికారులు రైతుల వేలిముద్రలను తీసుకుని యూరియా పంపిణీ చేశారు. మండలంలోని రాజోలు గ్రామానికి చెందిన కొందరు రైతులు ఏఓ నరసింహారావుతో వాదనకు దిగారు. సీఐ సర్వయ్య, ఎస్సై గండ్రాతి సతీష్ పాల్గొన్నారు.

**నెల్లికుదురు:** మండలంలోని వివిధ గ్రామాల రైతులందరికీ యూరియా అందుబాటులో ఉందని విడతల వారీగా బస్తాలు అందిస్తామని మండల ప్రత్యేక అధికారి మరియన్న అన్నారు. కార్యక్రమంలో సీఐ గణేష్, తహసీల్దార్ చందా నరేష్, ఎంపీడీఓ సింగారపు కుమార్, ఎస్సై రమేష్ బాబు పాల్గొన్నారు.



కురవి సొసైటీలో రైతుల క్యూ..

### క్లస్టర్ల వారీగా యూరియా పంపిణీ

**గూడూరు:** రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడరాదని, ప్రతీ రోజు క్లస్టర్‌ల వారీగా ఆయా గ్రామాల రైతులకు యూరియా అందించాలని ఆర్డీఓ కృష్ణవేణి అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో యూరియా పంపిణీని సోమవారం ఆమె తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ నాగభవాని, ఏఓ అబ్దుల్‌మాలిక్ పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

### వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

**మహబూబాబాద్:** పట్టణంలోని ప్రగతినగర్‌లో వీధిదీపాలు, డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పి.కోటేష్ డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో గుజ్జు కృష్ణవేణి, జబ్బార్, రజిత, కవిత పాల్గొన్నారు.

### పత్తి రైతులకు పన్ను విధించడం దారుణం

**నెల్లికుదురు:** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో పత్తి రైతులకు మరణశాసనంగా మారిందని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు ఆలకుంట్ల సాయన్న విమర్శించారు. స్థానిక తహసీల్ కార్యాలయంలో సోమవారం వామపక్ష నాయకులతో కలిసి తహసీల్దార్ చందా నరేష్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు ఇస్సంపల్లి సైదులు, బైస స్వామి, చిర్ర వెంకన్న, మంగిలాల్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

### బీసీ రిజర్వేషన్‌కు బీజేపీ అడ్డంకి

**మరిపెడ:** బీసీ రిజర్వేషన్‌లు అమలు చేయడానికి బీజేపీ ప్రధాన అడ్డంకిగా మారిందని ఆత్మ కమిటీ చైర్మన్, సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మరిపెడలో వారు మాట్లాడుతూ.. యూరియా కొరతపై కేంద్రం లాలూచి రాజకీయాలు మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, అబ్దుల్ రషీద్, మల్లెపాక యాకయ్య పాల్గొన్నారు.

### కార్యదర్శి చేయూత

**మరిపెడ రూరల్:** మరిపెడ మండలం ఆనెపురం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు అదే గ్రామ కార్యదర్శి రామోజీ సోమవారం వస్తువులను బహూకరించాడు.

### విజయవంతం చేయాలి

**పెద్దవంగర:** నేడు హనుమకొండలో జరిగే శాంతి ర్యాలీలో ప్రతి లంబాడీలు పాల్గొని విజయవంతం చేయాలని లంబాడీ జేఏసీ పాలకుర్తి నియోజకవర్గ కోకన్వీనర్ మాతోతు సురేష్ బాబు సోమవారం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ధరావత్ సంతోష్, తరుణ్ నాయక్, రాజు నాయక్, నవీన్ నాయక్ పాల్గొన్నారు.

### ఖేలో ఇండియా పోటీలకు ఎంపిక



**మహబూబాబాద్ అర్బన్:** ఖేలో ఇండియా సౌత్ జోన్ జాతీయస్థాయి ఉర్షు పోటీలకు అనంతారం మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు సోమవారం తెలిపారు. కార్యక్రమంలో కీర్తన, గీత, జాహ్నవి, నిహారిక, భార్గవి, ఇందు, రూబీన, దీపా, పావని, పీడీ సింధువర్మ, కోచ్ సనవుల్ల బిన్ మహబూబ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### పార్టీనుంచి తొలగించాలి

**మరిపెడ రూరల్:** గిరిజన తెగల మధ్య చిచ్చు పెడుతున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావులను కాంగ్రెస్ పార్టీ నుంచి తక్షణమే తొలగించాలని ఎల్‌హెచ్‌ఎంఎస్ నంగారబేరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రాంమూర్తి నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో భూక్య సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు నిర్మాణం విరమించుకోవాలి

**గార్ల:** మండలంలోని బుద్దారం గ్రామంలో నిరుపేదల ఇళ్ల నుంచి బీటీ రహదారి నిర్మించే యోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ ఆర్.శారదకు బాధితులు వినతిపత్రం అందజేశారు. బాధితులు గుంటి శ్రీనివాస్, తోడేటి శ్రీను, శ్రీను, రామకృష్ణ, కళావతి పాల్గొన్నారు.

### కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం ..

**తొర్రూరు రూరల్:** బీఆర్ఎస్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ అనేక సమస్యలతో మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని చీకటాయాపాలెం, కంఠాయాపాలెం, చింతలపల్లి, తొర్రూరు గ్రామాల్లో ఇటీవల అనేక కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు.

కార్యక్రమంలో నాయకులు తూర్పాటి అంజయ్య, శ్రీరాం సుధీర్‌కుమార్, నలమాల ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, హనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, ఎన్నమనేని శ్రీను, మేరుగు ప్రకాష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి



**చిన్నగూడూరు:** ఉపాధ్యాయుల సేవలు మరవలేనివని ఎంఈఓ ఎస్.రవికుమార్ కొనియాడారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ చిన్నగూడూరు పాఠశాలలో మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఉషశ్రీ, ఉపాధ్యాయులు రామకృష్ణ, సుగుణాకర్, వెంకట్రామనర్సయ్య, నాగేశ్వర్ పాల్గొన్నారు.

### నేరడ మోడల్ స్కూల్‌లో బియ్యం మాయం?

**కురవి:** మండలంలోని నేరడ మోడల్ స్కూల్‌లో వారం రోజుల క్రితం బియ్యం మాయమైనట్లు సోమవారం వెలుగుచూసింది. వివరాలు ఇలా ఉన్నాయి.. మోడల్ స్కూల్‌లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వర్తించే ఓ వ్యక్తి బియ్యం మాయం చేసినట్లు బయటకు పొక్కింది. సుమారు 1.50 క్వింటాళ్ల బియ్యం స్కూల్ నుంచి తీసుకెళ్లినట్లు నేరడ గ్రామంలోని వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అవుతోంది. ఇదే విషయమై మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీకాంత్‌ను వివరణ కోరగా బియ్యం మాయం కాలేదని, స్టాక్ అంతా ఉందని తెలిపారు.

### సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**దంతాలపల్లి:** మండలంలోని దాట్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి కోసం గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీఆర్ఆర్ నిధులతో మంజూరైన రూ.10లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గుండాల ఐలయ్య, రాము, బట్టునాయక్, రవీందర్ పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి



వినతిపత్రం ఇస్తున్న సంఘం నాయకులు

**మహబూబాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు పింఛన్‌దారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎండీ పాషా డిమాండ్ చేశాడు. వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20నెలలు దాటినా పెంచుతామన్న పింఛన్ నేటికి అమలు చేయలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సుబ్బారావు, గుగ్గిళ్ల పీరయ్య, వెంకన్న, శంకర్, వినోద్ రెడ్డి పాల్గొన్నారు.